

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం

సఫ్దర్‌నగర్‌లో రూ. 78 లక్షలతో సీసీ రోడ్డు

అల్లాపూర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): సఫ్దర్ నగర్ ఈ-బ్లాక్‌లో రూ.78 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులను కార్పొరేటర్ సబీహా బేగం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానికుల విజ్ఞప్తి మేరకు సమస్యను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లగా నిధులు మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో వీరారెడ్డి, అబ్దుల్ సలీం, షేక్ రఫీక్, విక్రం, అక్బర్, కృష్ణ జోగారావు పాల్గొన్నారు.



రోబోతో సందడి చేస్తున్న విద్యార్థులు

లులు మాల్‌లో రోబోటిక్స్ ప్రదర్శన

కేపీహెచ్‌బీ, జూలై 17 (ఆంధ్రజ్యోతి): లులు మాల్‌లో ఏర్పాటు చేసిన రోబోటిక్స్ ప్రదర్శన సందర్శకులు, విద్యార్థులను ఆకట్టుకుంటుంది. ఈనెల 21 వరకు ప్రదర్శన ఉంటుందన్నారు. మాల్‌కు వచ్చే వారు రోబోటిక్స్ వల్ల కలుగుతున్న మార్పులు, టెక్నాలజీ గురించి ఉచితంగా తెలుసుకునేలా ఏర్పాట్లు చేశామని ఆర్ఎం మహ్మద్ షరీఫ్, మాల్ మేనేజర్ అరసన్ తెలిపారు. సందర్శకులు రోబోలతో ఫొటోలు, వీడియోలు తీసుకుంటూ సందడి చేశారు.



డీసీ ఇస్లావత్‌ను సన్మానిస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

డీసీకి సన్మానం

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 17 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ మూసాపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సేవ ఇస్లావత్‌ను కార్పొరేటర్లు గురువారం సత్కరించారు. అంతకు ముందు జడ్సీ అపూర్వ చౌహాన్‌తో సమావేశమై కేపీహెచ్‌బీలో వీధి దీపాల పై చర్చించారు. వీధుల్లో అంధకారం నెలకొందన్నారు. ఆరో ఫేజ్‌లో అంబేడ్కర్ పార్కు, శిల్పా అవెన్యూ వాటర్ ట్యాంక్ పార్కు, బ్యాడ్మింటన్ పార్కులో మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ సమస్యపై అధికారులు, సంక్షేమ సంఘాల సభ్యులతో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తుల మృతి

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 17 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఐడీఎల్ లేక్ మార్గంలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు మృతి చెందారని గురువారం కూకట్‌పల్లి పోలీసులు తెలిపారు. ఒకరు భిక్షాటన చేసే సుమారు 35-40 సంవత్సరాల వ్యక్తి కాగా, మరొకరు 65-70 సంవత్సరాల వృద్ధుడని అన్నారు. ఇద్దరూ చనిపోయినట్టు పెట్రోలింగ్ పోలీసులకు సమాచారం అందడంతో మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం 108 అంబులెన్స్‌లో గాంధీ ఆసుపత్రి మార్చురికీ తరలించినట్టు పోలీసులు తెలిపారు.

మాజీ సీఎం రోశయ్య బంధువునంటూ స్థలం కబ్జా

హైదర్‌నగర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి రోశయ్య బంధువునంటూ ఓ మహిళ తమ స్థలాన్ని కబ్జా చేసిందని, ఆమెపై చర్యలు తీసుకోవాలని స్థల యజమాని ఖాజా షజావుద్దీన్ కోరారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్లమ్మబండలో సర్వే నంబర్ 57లో తమకు చెందిన స్థలాన్ని ఆర్. శ్రీదేవి అనే మహిళ ఆక్రమించి ఐదంతస్తుల భవనం నిర్మిస్తోందని తెలిపాడు. ఆమెపై అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించాడు. తాను మాజీ ముఖ్యమంత్రి రోశయ్య బంధువునంటూ బెదిరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశాడు. జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినా టౌన్‌ప్లానింగ్ సిబ్బంది అటువైపు కన్నెతి చూడం లేదన్నాడు.

కేఎల్‌యూహెచ్‌లో అంతర్జాతీయ సదస్సు

నిజాంపేట్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలోని కోనేరు లక్ష్మయ్య యూనివర్సిటీలో (కేఎల్‌యూహెచ్) జనరేటివ్ ఏఐ, కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్‌పై రెండు రోజులు పాటు నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. కృతిమ మేధస్సు, మెరుగైన వ్యూహాలు, ఆరోగ్య సంరక్షణలో జనరేటివ్ ఏఐ ప్రాధాన్యతపై సదస్సులో చర్చించనున్నారు. ప్రొఫెసర్ దీప్తి ప్రసాద్ ముఖర్జీ, కొరియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ యంగ్-యియోల్‌బ్యూన్ వంటి అంతర్జాతీయ, జాతీయ నిపుణులు పాల్గొంటారని వర్సిటీ అధికారులు తెలిపారు. సదస్సులో యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవిష్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో అమ్మవారిని దర్శించుకుంటున్న కమిటీ సభ్యులు

పోచమ్మ కనకదుర్గ ఆలయ కార్యవర్గం

అల్లాపూర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): తులసి నగర్‌లోని పోచమ్మ కనకదుర్గ ఆలయ కమిటీ సభ్యుల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా కట్టెల సుదర్శన్, వైస్ చైర్మన్‌గా కాట్రాజ్ రాజ్‌కుమార్, 25 మంది సభ్యులు ప్రమాణం చేశారు. కార్యమంలో తులసి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అంకిత్‌సింగ్, కిషన్, రంగాకృష్ణ, వెంకటరమణాచారి, సి.మల్లేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమాచారం

- కూకట్‌పల్లి ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆఫీస్ (ఎఫ్‌వోసీ) - 8712472717, ఏఈ - 8712472700
- భాగ్యనగర్ ఎఫ్‌వోసీ - 8712472715, ఏఈ - 8712472698.
- ఆల్విన్‌కాలనీ ఎఫ్‌వోసీ - 8712472713, ఏఈ - 8712472696.
- కూకట్‌పల్లి ఏడీఈ - 8712472694, డీఈ - 8712472652.

పైన పేర్కొన్న నంబర్లతో పాటు 1912 టోల్‌ఫ్రీ నంబర్, టీజీఎస్‌పీడీసీఎల్ మొబైల్ యాప్ ద్వారా కూడా సమస్యలను తెలియజేయవచ్చు.

- కేపీహెచ్‌బీ, ఆంధ్రజ్యోతి

వైభవంగా బోనాలు

- గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు
- మొక్కులు తీర్చుకున్న భక్తులు





దేవీనగర్‌లో నల్లపోచమ్మ బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్



కూకట్‌పల్లి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాస బోనాల ఉత్సవాలను కూకట్‌పల్లి, మూసాపేట డివిజన్లలో గురువారం వైభవంగా జరుపుకున్నారు. నల్లపోచమ్మ, రేణుక ఎల్లమ్మ, ముత్యాలమ్మ, బంగారు మైసమ్మ ఉప్పలమ్మతో పాటు పలు గ్రామ దేవతలకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కుటుంబ సమేతంగా ప్రజలు బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు.

అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

కూకట్‌పల్లి, మూసాపేటల్లోని గ్రామదేవతలు నల్లపోచమ్మ, రేణుక ఎల్లమ్మ ఆలయాలతో పాటు పలు ఆలయాల్లో అమ్మవార్లను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీల సభ్యులు, కాలనీవాసులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో పాటు కార్పొరేటర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణరావు, పండాల సతీష్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, తూము శ్రవణ్‌కుమార్, పగడాల బాబూరావు, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, కార్యదర్శి ప్రభాకర్, ఎస్సీసెల్ బొట్టు విష్ణు, మూసాపేట అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, సప్పిడి శ్రీనివాస్, తుకారం ఆలయకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు..

కూకట్‌పల్లి నియోజకవర్గంతో పాటు మూసాపేటలో జరిగిన బోనాల ఉత్సవాల్లో టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండిరమేశ్, టీపీసీసీ అధికార ప్రతనిధి సత్యం శ్రీరంగం, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తూము వేణు, సప్పిడి భాస్కర్, కృష్ణ రాజ్‌పుత్ నర్సింహయాదవ్, సంతోష్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.



మూసాపేటలో అమ్మవారిని దర్శించుకున్న సత్యం శ్రీరంగం, సప్పిడి భాస్కర్ తదితరులు



మూసాపేటలో రేణుకా ఎల్లమ్మను దర్శించుకున్న బండిరమేశ్, కాంగ్రెస్ నాయకులు

మూసాపేటలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మహిళలు



కూకట్‌పల్లి దేవీనగర్ నల్లపోచమ్మ ఆలయంలో మహిళల పూజలు



బెట్టింగ్‌లకు బానిస.. అన్న ఇంట్లోనే చెల్లి చోరీ

- సీసీ కెమెరాల ఫుటేజీతో గుట్టు రట్టు చేసిన పోలీసులు
- మహిళతోసహా ముగ్గురి అరెస్టు

జీడిమెట్ల, జూలై 17 (ఆంధ్రజ్యోతి): బెట్టింగ్‌లకు బానిసైన ఓ మహిళ అప్పులు తీర్చుకోవడానికి సొంత అన్న ఇంట్లోనే స్నేహితులతో కలిసి దొంగతనానికి పాల్పడింది. ఈ సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని షిర్డీహిల్స్‌లో జరిగింది. మహిళతో సహా ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. షిరిడీ హిల్స్‌లో నివసిస్తున్న వేముల సుబ్రహ్మణ్యం శ్రీకాంత్ ఈనెల 5వ తేదీ రాత్రి 8.30 గంటలకు ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి కర్మన్‌ఘాట్‌లో ఉంటున్న తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లాడు. అతడి సోదరి ఆమని భర్తను వదిలేసి 8 ఏళ్లుగా తల్లిదండ్రుల వద్దే ఉంటోంది. క్యాసినో, ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బానిసైన ఆమె డబ్బు అప్పు చేసి ఆడేది. అప్పులు తీర్చేందుకు తన అన్న ఇంట్లో చోరీ చేయాలని నిర్ణయించుకుంది. శ్రీకాంత్, భార్య, పిల్లలతో కలిసి శనివారం (5వ తేదీ) కర్మన్‌ఘాట్‌కు రావడంతో ఇదే అదునుగా భావించింది. ఆమని తన వదిన పర్సులో ఉన్న ఇంటి తాళాలను చోరీ చేసింది. వాటిని ఇంటి ముందున్న షూరాక్‌లో దాచింది. అందరూ నిద్రపోయిన తర్వాత పథకం ప్రకారం తను స్నేహితులైన కార్తీక్, అఖిల్‌ను అర్ధరాత్రి ఇంటికి పిలిచి తాళాలు ఇచ్చింది. వారుశ్రీకాంత్ ఇంటికి వెళ్లి 12 తులాల బంగారం, వెండి, నగదును అపహరించి తిరిగి కర్మన్‌ఘాట్‌కు వచ్చారు. మరుసటి రోజు ఉదయం ఇంటికి వెళ్లిన శ్రీకాంత్ చోరీ జరిగిన విషయం గుర్తించి జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీసీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేయగా విషయం బయటపడింది. దొంగతనానికి పాల్పడిన కార్తీక్, అఖిల్, ఆమనిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు.

కూకట్‌పల్లిలో కుండపోత వర్షం

కూకట్‌పల్లిలో గురువారం సాయంత్ర కురిసిన కుండపోత వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. కేపీహెచ్‌బీ, జేఎన్‌టీయూ, వసంతనగర్, ఆల్విన్ కాలనీ, వడ్డేపల్లి ఎన్‌క్లేవ్, మాధవరం కాలనీ, ఎల్లమ్మబండ, శంషీగూడ చౌరస్తాల్లో వరదనీరు మోకాల్లోతుకు చేరింది. ట్రాఫిక్ స్తంభించింది. సైలెన్సర్లలోకి నీరు చేరడంతో బైక్‌లు, స్కూటీలు మొరాయించాయి. ఆఫీసుల నుంచి ఇంటికి వచ్చే వారు తడిసి ముద్దయ్యారు.

- కేపీహెచ్‌బీకాలనీ/హైదర్‌నగర్, (ఆంధ్రజ్యోతి)







ప్రేమ విఫలమై సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్య

రాయదుర్గం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ప్రేమ విఫలమై సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్య చేసుకున్నాడు. రాయదుర్గం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాలకు చెందిన ప్రమోద్, హితేష్(29), చిరంజీవి, శివమోహిత్ ల్యాంకోహిల్స్‌లో నివసిస్తున్నారు. ప్రమోద్, హితేష్ సోదరులు. హితేష్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 16న ప్రమోద్ డ్యూటీకి వెళ్లగా హితేష్ ఫ్లాట్‌లోనే ఉన్నాడు. అతడికి సోదరుడు ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. దీంతో ప్రమోద్ చిరంజీవికి ఫోన్ చేసి తన సోదరుడు ఫోన్ ఎత్తడం లేదని, ఫ్లాట్‌కు వెళ్లి చూడమని చెప్పాడు. అతడు ఫ్లాట్‌కు వెళ్లగా తలుపులు వేసి ఉన్నాయి. తెరిచి చూడగా హితేష్ సీలింగ్ ఫ్యాన్‌కు టవల్‌తో ఉరేసుకుని ఉండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమోద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తన సోదరుడు హితేష్ ఓ అమ్మాయిని ప్రేమించాడని, నాలుగు నెలల క్రితం వారు విడిపోయారని, అప్పటి నుంచి మనస్తాపంతో ఉన్నాడని ప్రమోద్ ఫిర్యాదులో పేర్కొన్నాడు

ప్రైవేట్ బస్సు డ్రైవర్‌పై దాడిచేసిన ఆరుగురి అరెస్ట్

మియాపూర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): బస్సులో సిగరెట్ తాగొద్దన్నాడని డ్రైవర్‌పై దాడిచేసిన ఓ ప్రయాణికుడు, అతడి స్నేహితులను పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాచిగూడ నింబోలి అడ్డలో నివసిస్తున్న పప్పురాం(28) హైదరాబాద్ నుంచి రాజస్థాన్ వెళ్లే ప్రైవేట్ ట్రావెల్ బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 12న నగరం నుంచి రాజస్థాన్ వెళ్తున్నాడు. రాజస్థాన్‌కు చెందిన పునరాం ఎల్బీనగర్‌లో ఉంటూ కార్పెంటర్‌గా పనిచేస్తున్నాడు. అదేరోజు స్వగ్రామం వెళ్తున్నాడు. బస్సులో పునారాం సిగరెట్ తాగుతుండగా తాగొద్దని డ్రైవర్ పప్పురాం చెప్పాడు. కోప్రోదిక్తుడైన అతడు హైదరాబాద్‌లో ఉంటున్న స్నేహితులు మహిపాల్, నారాయణరాం, వికాస్, వైష్ణోయ్, కైలాస్ ఫోన్ చేశాడు. సుమారు 10 గంటల సమయంలో మదీనగూడ వద్ద బస్సును అడ్డుకొని డ్రైవర్ పప్పురాంపై దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితులను గురువారం అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 17 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోట రూ. 27, వంకాయ 28, బెండకాయ 55, పచ్చిమిర్చి 75, బజ్జీమిర్చి 70, కాకరకాయ 38, బీరకాయ 38, క్యాబేజీ 18, బీన్స్ 65, క్యారెట్ 37, గోబీపువ్వు 30, దొండకాయ 35, చిక్కుడు కాయ 75, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 28, క్యాప్సికం 75, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 40, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, అరటికాయ 10-12, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడదుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పైన పేర్కొన్న ధరలు శుక్రవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

మినరల్ కాదు.. మామూలు వాటరే!

- యథేచ్ఛగా తాగునీటి దందా
- అనుమతి లేకుండా శుద్ధినీటి సరఫరా
- నాణ్యత, శుభ్రత పట్టించుకోని వ్యాపారులు
- ప్రజలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం
- చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు

అల్లాపూర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మినరల్ వాటర్ పేరుతో తాగునీటి విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. కొందరు అనుమతులు లేకుండానే శుద్ధినీటిని విక్రయిస్తున్నారని, ఇంకొందరు నీటి నాణ్యత, శుభ్రతను పట్టించుకో వడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు కూడా ఇలాంటి నీటి శుద్ధి కేంద్రాలను చూసీ చూడనట్టు వదిలేస్తుండటంతో నాణ్యత లేని నీటిని బబుల్స్ (20 లీటర్ల క్యాన్)లో విక్రయిస్తున్నారు. అల్లాపూర్, మోతీనగర్, సఫ్దర్ నగర్ తదితర ప్రాంతాల్లో మినరల్ వాటర్ ప్లాంట్లు కొనసాగుతున్నాయి. వీటిలో కొన్నింటికి అనుమతులు తీసుకోకుండా నడిపిస్తున్నారు.

నాణ్యతా ప్రమాణాలు గాలికి..

అల్లాపూర్, బోరబండ, మాదాపూర్, మోతీనగర్‌ల్లో కొన్నేళ్లుగా నీటి విక్రయాలు సాగుతున్నాయి. అల్లాపూర్ డివిజన్ పరిసరాల్లో సున్నం చెరువు, మైసమ్మ చెరువు, కాముని చెరువు ఉన్నాయి. సున్నం చెరువు, కాముని చెరువు సమీపంలో కొందరు బోర్లు వేసి నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇక్కడ శుద్ధి చేసిన నీరు సామాన్య ప్రజల ఇళ్లకే కాకుండా హైటెక్ సిటీలోని కంపెనీలకు కూడా సప్లై చేస్తుండటం గమనార్హం. ఆటో ట్రాలీలు, వ్యాన్ల ద్వారా నిత్యం గృహాలు, వ్యాపార కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, కూల్‌డ్రింక్ దుకాణాలకు 20 లీటర్ల బబుల్స్‌ను సరఫరా చేస్తున్నారు. దుకాణాలకైతే 20 లీటర్ల క్యాన్ రూ.15 నుంచి 20, గృహాలకైతే రూ.20 నుంచి రూ.25 దాకా విక్రయిస్తున్నారు. శుద్ధినీటి సరఫరా సంస్థ పేరు, ఐఎస్ఐ గుర్తింపు నంబర్ లాంటివి ముద్రించకుండానే వాటిని సరఫరా చేస్తున్నారు. ప్రతి ప్లాంట్‌లోనే ల్యాబ్‌ను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు నీటి నమూనాలను పరీక్షించాల్సి ఉంటుంది. ఇవేమీ పట్టించుకోకపోగా, కనీసం బబుల్స్‌కు సీల్ కూడా సరిగ్గా వేయకుండా విక్రయిస్తున్నారు.



ఆటో ట్రాలీలో తరలిస్తున్న 'మినరల్' వాటర్ బబుల్స్'

క్యాన్లు అపరిశుభ్రం...

నీటి సరఫరాకు వినియోగించే బబుళ్లను(క్యాన్లను) కడగటం లేదని, కొన్ని సందర్భాల్లో పాచిపట్టి అపరిశుభ్రంగా ఉంటున్నాయని, దీనివల్ల వినియోగదార్లు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

గృహావసరాలకూ పనికి రాని సున్న చెరువు నీళ్లు

సున్నం చెరువు పరిసరాల్లో వేసిన బోర్లలోని నీటిని కొందరు అక్రమంగా హైటెక్ సిటీలోని ఆఫీసులు, విద్యా సంస్థలకు సరఫరా చేస్తున్నారు. సున్నం చెరువు ప్రక్షాళన, సుందరీకరణ పనులను చేపట్టిన హైడ్రా ఇటీవలే అక్రమ బోర్లను తొలగించటం పట్ల సమీప కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. సున్నం చెరువు లాంటి చెరువుల్లోని నీరు తాగడానికి కాదు కాదా.. కనీసం గృహ అవసరాలకు కూడా పనికి రావని నిపుణులంటున్నారు.

ఇప్పుడు బోరులో నీళ్లొస్తున్నాయి



రాక్ గార్డెన్ పార్కులోని బోరు ఎక్కువ లోతులో వేయకపోవడంతో అది ఒట్టిపోయి నీళ్లొచ్చేవి కాదు. అలాంటిది హైడ్రా, అక్రమ బోర్లను తొలగించడంతో ఈ పార్కులోని బోరులో ఇప్పుడు నీళ్లు వస్తున్నాయి. సున్నం చెరువు ప్రక్షాళనతో పరిస్థితి ఇప్పుడే ఇంత మెరుగు పడిందంటే, చెరువులో మురుగు కలవకుండా కేవలం వర్షపు నీరుతో నిండితే మా పరిసర కాలనీలంతా ట్యాంకర్ల మీద ఆధారపడాల్సిన అవసరం ఉండదు.

-కృష్ణారావు, అధ్యక్షుడు
గాయత్రినగర్ సంక్షేమ సంఘం

పాఠశాలల అభివృద్ధికి నిధులు కేటాయించాలి: ఎస్ఎఫ్ఐ

షాపూర్‌నగర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి భగత్ అన్నారు. కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని షాపూర్‌నగర్, కుత్బుల్లాపూర్, జగద్గిరిగుట్ట, గాజుల రామారం, సూరారం కాలనీ, నెహ్రూనగర్ జిల్లా పరిషత్ పాఠశాలలను ఎస్ఎఫ్ఐ బృందం సందర్శించి గురువారం సందర్శించింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను, విద్యార్థులను ఆయా పాఠశాలల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రిహాన్, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.


ఎల్ఓసీని అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సీఎం సహాయనిధి నుంచి ఎల్ఓసీ అందజేత

కుత్బుల్లాపూర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్లలోని కడియం లావణ్య తండ్రి వెంకటనర్సింహారావు అనారోగ్యంతో బాధపడుతున్నారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2 లక్షలు ఆర్థిక సాయం మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన ఎల్ఓసీని చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారుడు వెంకటనర్సింహారావు కుటుంబసభ్యులకు బీఆర్ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, సుధాకర్‌గౌడ్, మధుసూదన్‌రాజు, నరేందర్‌రెడ్డి తదితరులు గురువారం అందజేశారు.

వర్షం.. రాకపోకలకు అంతరాయం



గాజులరామారం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లోని గురువారం సాయంత్రం వర్షం పడింది. దీంతో లోతట్టు ప్రాంతాలు, రోడ్లు జలమయం కావడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. గాజుల రామారం, షాపూర్‌నగర్, కుత్బుల్లాపూర్, కొంపల్లి, జీడిమెట్ల ప్రాంతాల్లో వర్షం కురిసింది.

బెట్టింగులకు బానిసై..

అన్న ఇంట్లోనే చెల్లి చోరీ!

- సీసీ కెమెరాల ఫుటేజీతో గుట్టు రట్టు చేసిన పోలీసులు
- మహిళతో పాటు మరో ఇద్దరు వ్యక్తుల అరెస్టు

జీడిమెట్ల, జూలై 17(ఆంధ్రజ్యోతి): బెట్టింగ్‌లకు బానిసైన ఓ మహిళ తాను చేసిన అప్పులు తీర్చుకోవడానికి సొంత అన్న ఇంట్లోనే స్నేహితులతో కలిసి దొంగతనానికి పాల్పడింది. జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని షిర్డీహిల్స్‌లో ఈ ఘటన జరిగింది. దొంగతనానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షిర్డీహిల్స్‌లో నివాసముంటున్న వేముల సుబ్రహ్మణ్యం శ్రీకాంత్ అనే వ్యక్తి ఈనెల 5వ తేదీ రాత్రి 8.30 గంటలకు ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి కర్మన్‌ఘాట్‌లో ఉంటున్న తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లాడు. ఇలా ఉండగా, ఇతని సోదరి ఆమని భర్తను వదిలేసి 8 ఏళ్లుగా తల్లిదండ్రుల వద్దే ఉంటోంది. క్యాసినో, ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బానిసైన ఆమె డబ్బు అప్పు చేసి వాటిని ఆడేది. చేసిన అప్పులు తీర్చేందుకు తన అన్న ఇంట్లో చోరీ చేయాలని నిర్ణయించుకుంది. అన్న శ్రీకాంత్, వదిన, పిల్లలతో కలిసి శనివారం (5వ తేదీ) కర్మన్‌ఘాట్‌కు రావడంతో ఇదే అదునుగా భావించింది. వదిన పర్సులో ఉన్న ఇంటి తాళాలను చోరీ చేసింది. వాటిని ఇంటి ముందున్న షూరాక్‌లో దాచింది. అందరూ నిద్రపోయాక ముందుగా వేసుకున్న పథకం ప్రకారం తను స్నేహితులైన కార్తీక్, అఖిల్‌లను రాత్రి 12.30 గంటలకు తన ఇంటికి పిలిచి వారికి తాళాలు ఇచ్చింది. వారు జగద్గిరిగుట్టలోని శ్రీకాంత్ ఇంటికి వచ్చి ఇంట్లో ఉన్న 12 తులాల బంగారం, వెండి, కొంత నగదును అపహరించి స్కూటీ మీద తిరిగి కర్మన్‌ఘాట్‌కు వచ్చారు. మర్నాడు తమ ఇంటికి వచ్చిన అన్న శ్రీకాంత్ తమ ఇంటో చోరీ జరిగిందని గుర్తించి జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేయగా అసలు విషయం బయట పడింది. దొంగతనానికి పాల్పడిన కార్తీక్, అఖిల్, ఆమనిలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

ప్రభుత్వ భూమిలో రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకోండి

- బీజేపీ నేతల వినతి

దుండిగల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : గండిమైసమ్మ దుండిగల్ మండలం భౌరంపేట గ్రామంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి ప్రైవేట్ వెంచర్ కోసం వేస్తున్న రోడ్డు పనులను అడ్డుకొని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిజాంపేట కార్పొరేషన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ తదితరులు కోరారు. ఈ మేరకు వారు గురువారం తహసీల్దార్ మతిన్, దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్‌లను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్, బీజేపీ నాయకులు ఎంబరి ఆంజనేయులు మాట్లాడుతూ, ప్రైవేట్ వెంచర్ కోసం అధికారులు ప్రభుత్వ భూములను అప్పగించి ప్రజావసరాలకు ప్రజలకు భూమి లేకుండా చేస్తున్నారని, ఈవిషయంలో ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేస్తున్నారని ఆరోపించారు. భౌరంపేటలోని సర్వే నంబర్లు 166/1,166/3ల్లో దాదాపు 5 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి, కలెక్టర్ ఎన్ఓసీ లేకుండానే ప్రైవేట్ వెంచర్ వారు రోడ్డు నిర్మిస్తున్నారన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో అరుణ్‌రావు, చందు, రాజు, శ్రీనివాస్, ముఖేష్ తదితరులు ఉన్నారు.



బృందావన్ కాలనీ పార్కు స్థలాన్ని పరిశీలిస్తున్న సీపీఐ నేతలు

పార్కు స్థలం కబ్జాదారులను అరెస్టు చేయాలి: సీపీఐ

నిజాంపేట, జూలై 17 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట కార్పొరేషన్ నిజాంపేట గ్రామ సర్వే నంబర్ 93లో బృందావన్ హిల్స్ కాలనీ పార్కు స్థలాన్ని కబ్జా చేసి, పార్కులో ఉన్న వస్తువులను కూల్చి వేసిన కబ్జాదారులను వెంటనే అరెస్టు చేయాలని రాష్ట్ర సీపీఐ కౌన్సిల్ సభ్యుడు ఏసురత్నం డిమాండ్ చేశారు. గురువారం బృందావన్ హిల్స్ కాలనీ పార్కు స్థలాన్ని సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు పరిశీలించారు. అనంతరం ఏసు రత్నం మాట్లాడుతూ, సర్వే నంబర్ 93,95ల్లోని ప్రభుత్వ భూమిలో బృందావన్ హిల్స్ కాలనీ ఏర్పడినప్పుడు, ఈ సర్వే నంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిని పార్కు కోసం కేటాయించారన్నారు. అయితే, సర్వే నంబర్ 94లోని ప్రైవేట్ పట్టా భూమిలో ఉన్న వారు పార్కు స్థలం తమదేనంటూ కబ్జా చేసి, పార్కులో ఉన్న వస్తువులను ధ్వంసం చేశారన్నారు. పార్కు స్థలం మొత్తం కబ్జా చేసే ప్రయత్నంలో వారు ఉన్నారని, దీనిపై అధికారులు చర్యలు తీసుకొని, పార్కు స్థలాన్ని కాపాడటంతో పాటు, కబ్జాదారులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలరావు, దస్తగిరి ఉన్నారు.

ఆత్మహత్యలు వద్దు.. జీవితాలే ముద్దు!



- క్షణికావేశంలో బలవన్మరణాలు
- ఆర్థిక ఇబ్బందులు, కుటుంబకలహాలతోనే అధికం
- అనాథలుగా మారుతున్న భార్యాపిల్లలు, తల్లిదండ్రులు



పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్

పేట్‌బషీరాబాద్, జూలై 17(ఆంధ్రజ్యోతి): చిన్న చిన్న విషయాలకే జీవితాన్ని ఛిదిమేసుకుంటున్నారు. ఆర్థిక ఇబ్బందులు, కన్న కలలను సాకారం కొందరు, కుటుంబ ఇతర సమస్యలతో మరికొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. క్షణికావేశంలో తీసుకుంటున్న నిర్ణయాలతో తల్లిదండ్రులకు, భార్యాపిల్లలకు పుట్టెడు శోకం మిగిలుస్తున్నారు. ఇంటి పెద్దను కోల్పోయిన వారు అనాథలుగా మారుతున్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిలో ఎక్కువ శాతం 40 సంవత్సరాల వయస్సు లోపువారు, భవిష్యత్ ఉన్న వారే. సమస్యలు వచ్చినప్పుడు నలుగురికి చెప్పలేక సతమవుతూ, క్షణికావేశంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. చావుతో సమస్య పరిష్కారం కాదనే విషయాన్ని మరిచిపోయి, కట్టుకున్న భార్య, కన్న పిల్లల రేపటి భవిష్యత్తు ఏమిటని ఆలోచించకుండా బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.

మానవ సంబంధాలు తగ్గిపోవడంతోనే..

సమాజంలో రోజు రోజుకూ మానవ సంబంధాలు తగ్గిపోవడం వల్ల మానసిక ఒత్తిడి పెరిగి, ఆత్మహత్యలకు దారి తీస్తోంది. కొన్నేళ్ల క్రితం మాదిరిగా ఉమ్మడి కుటుంబాలు లేక పోవడం, కష్టాలు వస్తే ఓదార్చే వారు లేక, మన అనుకునే వారు మనోధైర్యం కల్పించక పోవడంతోనే చాలా మంది చిన్న చిన్న విషయాలకే ఆవేశానికి లోనై తనువు చాలిస్తున్నారు.

- అప్పులు తీర్చలేకో, అనుకున్నది సాధించలేదనో, తల్లిదండ్రులు తిట్టారనో, పెళ్లి కాలేదనో, అనారోగ్యం కారణంగానో ఉరేసుకొని, క్రిమిసంహారక మందు తాగి, భవనాలపై నుంచి దూకి బలవన్మరణానికి పాల్పడుతున్నారు. ఇప్పటి వరకు పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో 27 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ఎక్కువగా 25 నుంచి 40 సంవత్సరాలు వయస్సు గల వారే ఉన్నారు.
- స్కూల్ నుంచి రోజూ ఎందుకు లేటుగా వస్తున్నావని తండ్రి మందలించడంతో ఓ బాలిక ఉరేసుకొని ఆత్మహత్య చేసుకోగా, సెల్‌ఫోన్ ఎక్కువ వాడొద్దన్నందుకు ఓ యువతి భవనంపై నుంచి దూకి బలవన్మరణానికి పాల్పడింది. అప్పుల బాధ భరించలేక ఓ యువతి ఉరేసుకొని చనిపోగా, కొంపల్లిలో భార్యాభర్తల గొడవ కారణంగా భర్త ఉరేసుకొని ప్రాణం తీసుకున్నాడు. భార్యాభర్తల గొడవలు, అప్పుల బాధ భరించలేక ఎక్కువ మంది ఆత్మహత్య చేసుకుంటున్నారు.

ప్రతి సమస్యకూ పరిష్కారం ఉంటుంది



ప్రతి సమస్యకూ ఒక పరిష్కారం ఉంటుంది. సమస్యలతో సతమవుతున్న వారిని గుర్తించి కుటుంబ సభ్యులు, మిత్రులు మేము ఉన్నామని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించాలి. చిన్న వయస్సులో చెడు అలవాట్లకు బానిస కాకుండా తల్లి దండ్రులు పిల్లలు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. సెల్‌ఫోన్లకు దూరంగా ఉండేలా చూడాలి. పిల్లలు ఏమి చేస్తున్నారనేది తల్లిదండ్రులు రోజూ గమనించాలి. మానసిక ఆరోగ్య సమస్యలకు చికిత్స చేయించుకోవాలి, ఒత్తిడికి గురి కాకుండా జీవన శైలిని మార్చు కోవాలి. ముఖ్యంగా మానవ, రక్త సంబంధాలను మెరుగుపర్చుకోవాలి.

-సీఐ విజయ్‌వర్ధన్, పేట్‌బషీరాబాద్

కొంపల్లిని నిర్విరామంగా అభివృద్ధి చేస్తాం: కూన

పేట్‌బషీరాబాద్, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి మున్సిపాలిటీని నిర్విరామంగా అభివృద్ధి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. మున్సిపాలిటీలోని దూలపల్లిలోని పలు కాలనీలను, కొంపల్లిలోని ఊర చెరువును ఆయన స్థానిక నాయకులతో కలిసి సందర్శించి, ఆయా ప్రాంతాల్లోని సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొంపల్లి పురపాలక సంఘంలోని మాజీ సర్పంచ్ జిమ్మి నాగమణి దేవేందర్ కార్యాలయంలో నిధుల విజయోత్సవ సభలో శ్రీశైలం గౌడ్ విలేకరులతో మాట్లాడారు. గత పదేళ్లలో మున్సిపాలిటీ అభివృద్ధి జరగలేదన్నారు. మూడు నెలల క్రితం స్థానికులు తన దృష్టికి సమస్యలను తీసుకురావడంతో వాటిని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకువెళ్లానన్నారు. బీటీ, సీసీ రోడ్లు, మురుగు నీరు పైప్‌లైన్, చెరువు సుందరీకరణ, మౌలిక సదుపాయాలకు రూ. 12 కోట్ల 28 లక్షల నిధులను మంజూరు చేశారన్నారు. మరో రూ. 3 కోట్లకు నివేదికలు తయారు చేసి పంపించామని, త్వరలోనే అవి కూడా మంజూరు అవుతాయన్నారు.. మున్సిపాలిటీ ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు కె. సుదర్శన్‌రెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు బి. ప్రశాంత్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ శివకుమార్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శివాజీ, అంజి, షేక్‌ఇబ్రహీం, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నిధులు మంజూరు పత్రాలను చూపిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్


జయభేరి వాటర్ ట్యాంక్ సమీపంలో శిథిలమైన రోడ్డు


ప్రుడెన్షియల్ కాలనీలో చిన్న వర్షానికే నిలిచిన నీరు (ఫైల్)

అధ్వానంగా అంతర్గత రహదారులు


అధ్వానంగా మారిన బ్యాంక్‌కాలనీ రోడ్డు


కంకర తేలిన జయభేరి రోడ్డు

- ఏ కాలనీలో చూసినా గుంతలు దర్శనం
- రాకపోకలకు అవస్థలు పడుతున్న జనం

పేట్‌బషీరాబాద్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపాలిటీలోని అంతర్గత రహదారులు అధ్వానంగా తయారు కావడంతో వాహనదారులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. మున్సిపాలిటీలోని జయభేరి, శ్రీనివాస్‌నగర్, ప్రుడెన్షియల్ కాలనీ, బ్యాంక్‌కాలనీ, నూజివీడు సీడ్స్ ముందు ఉన్న రోడ్లు గుంతలమయంగా మారాయి. అడపాతడపా పడుతున్న వర్షాలతోని రోడ్లు ఇలా గుంతలుగా మరితే. రాబోయే రోజుల్లో భారీ వర్షాలు పడితే కనీసం నడిచి వెళ్లేందుకు కూడా వీలుపడదేమోనని ఆయా కాలనీల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

వినతిపత్రాలు సమర్పించినా ఫలితం లేదు..

గుంతలమయంగా మారిన రోడ్ల స్థానంలో కొత్త రోడ్లు వేయాలని ఆయా కాలనీల ప్రతినిధులు ఎన్నిసార్లు అధికారులకు వినతిపత్రాలు అందజేసినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందిస్తున్న అధికారులు గుంతల్లో మట్టిపోసి చేతులు దులుపుకుంటున్నారు తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని ఆయా కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత విభాగం అధికారులు కాలనీల్లోని అంతర్గత రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పన్ను వసూళ్లపైనే శ్రద్ధ

ఇంటి పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో చూపడంలేదు. కాలనీల్లో ఏ వీధిలో చూసినా గుంతలు పడ్డ రోడ్లే కనిపిస్తున్నాయి. ఉదయం పూట పిల్లలను స్కూల్లో దించేందుకు బైక్‌పై వెళ్దామంటే రోడ్డు గుంతల్లో ఎక్కడ పడిపోతామోనని భయమేస్తోంది. అధికారులు అంతర్గత రోడ్లను ప్రజల సౌకర్యార్థం బాగు చేయాలి.

- లక్ష్మణ్, కొంపల్లి వాసి


సోదాల్లో పాల్గొన్న పోలీసు అధికారులు

గండిమైసమ్మ చౌరస్తాలో కార్డన్ సెర్చ్

దుండిగల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గండిమైసమ్మ సమీపంలో గల 120 గజాల ఇళ్లల్లో గురువారం రాత్రి మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి ఆధ్వర్యంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. రౌడీషటర్లు, ఇతర నేరస్తుల కదలికపై ఆరా తీశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన 1939 మంది ఈ ప్రాంతంలో నివసిస్తున్నట్టు గుర్తించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ హెచ్చరించారు. సాయంత్రం 4.30 నుంచి రాత్రి 8 గంటల వరకు ఈసెర్చ్ ఆపరేషన్ కొనసాగింది. అడిష్నల్ డీసీపీ పురుషోత్తం, ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


రేణుకాఎల్లమ్మ తల్లి ఆయంలో పూజలు చేస్తున్న దరువు అంజన్న

'తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను తెలియజేయాలి'

గాజులరామారం, జూలై 17 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలను రాబోయే తరాలకు తెలియజేయాల్సిన అవసరం మన అందరిపై ఉందని రాష్ట్ర టూరిజం, సాంస్కృతి శాఖ సలహాదారుడు దరువు అంజన్న అన్నారు. ఆషాడమాస బోనాల సందర్భంగా గురువారం ఆయన గాజులరామారం డివిజన్‌లోని మల్లారెడ్డినగర్ ఫేజ్-1లోని రేణుకాఎల్లమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పద్మగిరి, ప్రధాన కార్యదర్శి సికిందర్‌రావు, ఓంకార్‌రెడ్డి, శివరాజ్, తెలంగాణ సాయి, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో పాల్గొన్న సీఐ విజయ్ వర్ధన్, ఆస్పత్రి చైర్మన్ భరత్ క్రాంతిరెడ్డి

ఆరోగ్యంపై పోలీసులు శ్రద్ధ చూపాలి

పేట్‌బషీరాబాద్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ప్రజల రక్షణ కోసం నిరంతరం పని చేసే పోలీసులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని సీఐ విజయ్ వర్ధన్ అన్నారు. పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో గురువారం జయుదా ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఎస్ఐలు, సిబ్బంది శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి వైద్య సిబ్బంది ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐలు మహేశ్వరరెడ్డి, ధర్మేష్, శ్రీనివాస్, సురేందర్, ఆస్పత్రి చైర్మన్ భరత్ క్రాంతిరెడ్డి, వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.


కుత్బుల్లాపూర్‌లోని హాస్టల్‌లో తనిఖీ చేస్తున్న పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

దుండిగల్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు పౌష్టికాహారంతో నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని, నిర్లక్ష్యం వహించే హాస్టల్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ ఎల్.సుగుణబాయి అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్‌లోని మహాత్మాజ్యోతిరావ్‌పూలే, ఉప్పల్ బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో బాలికలకు అందిస్తున్న ఆహార నాణ్యత, శుభ్రత, వండే విదానం నిల్వ విధానాలు, వంటశాలలో పరిశుభ్రతను పరిశీలించారు. నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



సదస్సుల్లో పాల్గొన్న అతిథులు

కేఎల్‌యూహెచ్‌లో అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

నిజాంపేట, జూలై 17(ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలోని కోనేరు లక్ష్మయ్య యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (కేఎల్‌యూహెచ్)లో జనరేటివ్ ఏఐ, కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్‌పై రెండు రోజులు పాటు నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. కృత్రిమ మేధస్సు, మెరుగైన వ్యూహాలు, ఆరోగ్య సంరక్షణలో జనరేటివ్ ఏఐ ప్రాధాన్యతపై ఈ సదస్సులో చర్చించనున్నారు. ప్రొఫెసర్ దీప్తి ప్రసాద్‌ముఖర్జీ, కొరియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ యంగ్- యియోల్‌బ్యూన్ వంటి ప్రముఖ అంతర్జాతీయ, జాతీయ నిపుణులు ఈ సదస్సులో పాల్గొంటారని వర్సిటీ అధికారులు తెలిపారు. సదస్సులో యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మన్ హవిష్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


ఆలయంలో అమ్మవారిని దర్శించుకుంటున్న కమిటీ సభ్యులు

పోచమ్మ కనకదుర్గ ఆలయ కార్యవర్గం

అల్లాపూర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): తులసి నగర్‌లోని పోచమ్మ కనకదుర్గ ఆలయ కమిటీ సభ్యుల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా కట్టెల సుదర్శన్, వైస్ చైర్మన్‌గా కాట్రాజ్ రాజ్‌కుమార్, 25 మంది సభ్యులు ప్రమాణం చేశారు. కార్యమంలో తులసి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అంకిత్‌సింగ్, కిషన్, రంగాకృష్ణ, వెంకటరమణాచారి, సి.మల్లేష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని అధికారులు తెలిపారు. టెలికాంనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు టెలికాంనగర్, ఎల్అండ్‌టీ పార్కు, సాయిబాబా ప్రాంతాల్లో, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మహిళా మండలిలేన్, గాయత్రినెస్ట్, ఆర్‌టీటీసీలో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.



బోనాల వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రోజాదేవి, మాజీ కార్పొరేటర్ రంగారావును ఆశీర్వదిస్తున్న పూజారి

హైదర్‌నగర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసం సందర్భంగా కూకట్‌పల్లి గ్రామంలోని శ్రీసప్తమాత్రిక సహిత పోచమ్మ ఆలయంలో బోనాల ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ రోజాదేవి, మాజీ కార్పొరేటర్ రంగారావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రామాలయం మాజీ చైర్మన్ తులసిరావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి ఏసీపీగా మెహర్రా

గచ్చిబౌలి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జోన్ ఏసీపీగా మెహర్రా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సాయిబాబాను సికింద్రాబాద్‌కు బదిలీ చేస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఫలక్‌నుమా ఏసీపీగా పనిచేసిన మెహర్రా శేరిలింగంపల్లికి బదిలీపై వచ్చారు.



వ్యాపారికి ట్రేడ్ లైసెన్స్ పత్రం అందజేస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు

500 మంది వ్యాపారులకు ట్రేడ్ లైసెన్స్

గచ్చిబౌలి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకునేలా జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. డ్రైవ్‌లో భాగంగా చందానగర్, శేరిలింగంపల్లి, యూసుఫ్‌గూడ, పటాన్‌చెరులో సుమారు 500 మంది వ్యాపారులకు లైసెన్స్‌ల జారీ, రెన్యూవల్ చేశారు. ఆస్తిపన్ను వసూలు చేస్తున్న రెవెన్యూ అధికారులే ఇకనుంచి ట్రేడ్ లైసెన్స్‌ల ప్రక్రియ చూస్తారని శేరిలింగంపల్లి డీసీ ప్రశాంతి తెలిపారు. ఈనెల 1 నుంచి 14 వరకు రూ. 18.53 లక్షలు లైసెన్స్‌ల ద్వారా ఆదాయం వచ్చిందన్నారు.



రోడ్డుపై గుంతల పూడ్చివేతను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

నిజాంపేట రోడ్డులో గుంతలు పూడ్చివేత

హైదర్‌నగర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): రోడ్ సేఫ్టీ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు నిజాంపేట మెయిన్‌రోడ్డులో గురువారం గుంతలను పూడ్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లపై గుంతలను పూడ్చే కార్యక్రమం వారం రోజులు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, దేవి తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీస్‌ను మరో ప్రాంతానికి తరలించాలి

చందానగర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): చందానగర్ పోస్టాఫీస్‌లో పౌర సేవలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. పోస్టాఫీస్‌లో ఆధార సేవా కేంద్రం ఏర్పాటు చేయడంతో ఆధార్ ఎన్‌రోల్‌మెంట్, మార్పులు, చేరులు కూడా చేస్తున్నారు. ఉదయం నుంచి సేవల కోసం ప్రజలు క్యూలో నిలబడుతున్నారు. పోస్టాఫీస్ మొదటి అంతస్తులో ఉండడంతో వృద్ధులు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. పోస్టాఫీస్‌ను తరలించాలని రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థలు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశాయి.



రోబోతో సందడి చేస్తున్న విద్యార్థులు

లులు మాల్‌లో రోబోటిక్స్ ప్రదర్శన

కేపీహెచ్‌బీ, జూలై 17 (ఆంధ్రజ్యోతి): లులు మాల్‌లో ఏర్పాటు చేసిన రోబోటిక్స్ ప్రదర్శన సందర్శకులు, విద్యార్థులను ఆకట్టుకుంటుంది. ఈనెల 21 వరకు ప్రదర్శన ఉంటుందన్నారు. మాల్‌కు వచ్చే వారు రోబోటిక్స్ వల్ల కలుగుతున్న మార్పులు, టెక్నాలజీ గురించి ఉచితంగా తెలుసుకునేలా ఏర్పాట్లు చేశామని ఆర్ఎం మహ్మద్ షరీఫ్, మాల్ మేనేజర్ అరసన్ తెలిపారు. సందర్శకులు రోబోలతో ఫొటోలు, వీడియోలు తీసుకుంటూ సందడి చేశారు.

పార్క్ చేసిన ద్విచక్ర వాహనం మాయం

యూసుఫ్‌గూడ, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఇంటి ఎదుట పార్క్ చేసిన ద్విచక్రవాహనం మాయమైంది. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యూసుఫ్‌గూడకు చెందిన ఎ.వెంకటేష్ చిరువ్యాపారి. గత నెల 29న టీవీఎస్ ఎక్స్ఎల్ వాహనాన్ని ఇంటి ఎదుట పార్క్ చేశాడు. మరుసటి రోజు ఉదయం చూడగా వాహనం కనిపించలేదు. గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రేమ పేరుతో మోసం

యూసుఫ్‌గూడ, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ప్రేమ పేరుతో ఓ యువతిని మోసం చేశాడో యువకుడు. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యూసుఫ్‌గూడ బస్తీకి చెందిన ఎ.శ్రీధర్ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న యువతికి ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమయ్యాడు. ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. పెళ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించాడు. కొన్ని రోజులు కలిసి తిరిగారు. పెళ్లి చేసుకోమని యువతి నిలదీయగా తప్పించుకు తిరుగుతున్నాడు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భెల్ పెద్దమ్మ తల్లి దేవాలయంలో

నేటి నుంచి ఆషాఢ జాతర

భెల్‌కాలనీ, జూలై 17 (ఆంధ్రజ్యోతి): వందల సంవత్సరాల చరిత్ర గల బీహెచ్ఈఎల్ పెద్దమ్మతల్లి దేవాలయం బోనాల ఉత్సవాలకు సర్వాంగసుందరంగా ముస్తాబయింది. నవాబుల కాలానికి ముందు నుంచే దేవాలయం ఉండేదని ఇక్కడి శిలాఫలకాలు, స్థానిక పుర పెద్దలు చెబుతుండగా, అందుకు సాక్ష్యాలు కూడా ఈ ప్రాంతంలో ఉన్నాయి. దేవాలయంలో అమ్మవారికి నిత్యం పూజలు జరిగేవని పరిసర ప్రాంతాల గ్రామస్థులు చెబుతున్నారు. భెల్ పరిశ్రమను స్థాపించకముందే ఆలయం ఉండడంతో కంపెనీలోకి అడుగుపెట్టే ప్రతీ కార్మికుడు అమ్మవారిని దర్శించుకుని, పూజలు చేసి వెళ్లడం ఆనవాయితీగా మారింది. పెద్దమ్మ తల్లి చలవ వల్లే భెల్ సంస్థ నేడు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని కార్మికుల నమ్మకం. ఆషాఢ బోనాల ఉత్సవాలకు కార్మికులతోపాటు భెల్ యాజమాన్యం ఐతం భారీ ఏర్పాట్లు చేస్తోంది.

ప్రతీ ఏటా జరుగుతున్న విస్తరణ, అభివృద్ధి పనులు, నిర్మాణాలతో ఆలయం ప్రసిద్ధ క్షేత్రంగా మారింది. ఆలయ ప్రాంగణంలో వినాయకుడి గుడి, సుబ్రహ్మణ్యస్వామి ఆలయం, పోతరాజు గుడి, మహా మండపం, కల్యాణమండప నిర్మాణం, అమ్మవారి ప్రధాన ఆలయానికి వెండివాకిలి, ముఖద్వారం, ధ్వజ స్తంభానికి తొడగుతోపాటు దేవతామూర్తుల చిత్రాలను ఏర్పాటు చేసి మరింత శోభ తీసుకొచ్చారు. ఆలయం చుట్టూ రాతి నిర్మాణాలు, గ్రిల్స్ ఏర్పాటు చేశారు. గర్భగుడి ప్రాంగణ విస్తరణ పనులు, నిర్మాణాలు చేపట్టి పూర్తిస్థాయిలో ఆధునికీకరించారు. ఆలయం చుట్టూ ప్రహరీకి రెండు దిక్కులా నవదుర్గా, శివకుటుంబంతో సాలారం నిర్మాణాన్ని చేపట్టి అమ్మవారి చరిత్రను తెలిపేలా రూపురేఖలను ఏర్పాటు చేశారు.



పోతరాజు ఆలయం



బోనాలకు ముస్తాబవుతున్న భెల్ పెద్దమ్మ తల్లి దేవాలయం

బోనాలకు ఏర్పాట్లు

బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు, భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని కమిటీ సభ్యులు, ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ పాపాలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో భారీ వేదిక ఏర్పాటు చేశామని పాలకమండలి సభ్యులు తెలిపారు.

మూడు రోజులపాటు ఉత్సవాలు

పెద్దమ్మతల్లి దేవాలయంలో బోనాల ఉత్సవాలను శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తారు. ప్రతీరోజూ నిత్యంపూజలు, ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, సాంస్కృతిక, సాహిత్య భక్తి, సంగీత కార్యక్రమాలు జరగనున్నాయి. ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి భెల్ ఈడీ, అధికారులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు.



ఆలయంలో పెద్దమ్మతల్లి మూల విగ్రహం

వరదనీటి కాలువ నిర్మాణ పనుల్లో

నాణ్యతా ప్రమాణాలు పాటించండి

మియాపూర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): వరద నీటి కాలువ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సూచించారు. మియాపూర్ డివిజన్ కృషినగర్ నారాయణ కాలేజీ నుంచి దీప్తిశ్రీనగర్ సాయిసుకదం అపార్ట్‌మెంట్ వరకు రూ. 45 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న వరదనీటి కాలువ పనులను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వరదనీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్‌లెట్స్‌పై శిక్షణ

రాయదుర్గం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని నిథమ్‌లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్‌లెట్స్‌పై, ఫిష్ వాల్యూ యాడెడ్ ప్రొడెక్ట్స్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌పై ఈ నెల 15 నుంచి 17వరకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. 20 మంది మహిళలు శిక్షణ పొందారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం మహిళలకు ఉపాధి కల్పించడం అని అధికారులు తెలిపారు.



శిక్షణలో పాల్గొన్న మహిళలు





చందానగర్, మియాపూర్‌లో రోడ్లపై నిలిచిన నీరు



వర్షంతో రోడ్లు జలమయం

గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి రాయదుర్గం, కొత్తగూడ, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్, హఫీజ్‌పేట్, మాదాపూర్, హైటెక్ సిటీ తదిర ప్రాంతాల్లో రోడ్డు జలమయమయ్యాయి. ఉద్యోగులు, విద్యార్థులు ఇంటికి వెళ్లే సమయంలో వర్షం పడడంతో ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై నీరు నిల్వడంతో పాదచారులు అవస్థ పడ్డారు.

- చందానగర్/మియాపూర్ ఆంధ్రజ్యోతి

బంజారాల ఇలవేల్పు సిట్ల దేవతలు

వెంకటేశ్వరకాలనీలో కొలువుదీరిన ఏడుగురు అక్కాచెల్లెళ్లు

బంజారాహిల్స్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): చెట్టు, పుట్ట, రాయి, రప్ప ప్రకృతి ఒడిలో జీవనాధారమైన ప్రతీది వారికి ఇలవేల్పే. కష్టం వచ్చినప్పుడు, ఆపద సంభవించినప్పుడు ఆ ప్రకృతి నుంచి పుట్టిన నమ్మకమే సిట్ల దేవతలు. జమ్మిచెట్టు కింద వెలిసిన అమ్మలను కొలిస్తే కొంగు బంగారం అవుతుందన్న గిరిపుత్రుల నమ్మకం. సిట్ల దేవతలు వారి ఇలవేల్పుగా కొలుస్తున్నారు. గుడికట్టి పూజలు చేస్తున్నారు. బోనాలు వచ్చాయంటే చాలు ఆలయాల వద్ద బంజారాల సంస్కృతి తాండవిస్తోంది. ఇలాంటి భిన్న సంస్కృతిని కనులారా చూసేందుకు ఎక్కడికో అడవుల్లోకి వెళ్లాల్సిన అవసరం లేదు. ధనవంతులు ఉండే బంజారాహిల్స్ నడిబొడ్డునే ఏడుగురు అక్కచెల్లెళ్లుగా సిట్ల మాత కొలువుదీరింది.

ప్రతియేటా బోనాల సందర్భంగా ఈ ఆలయంలో బంజారాల పూజలు చూసేందుకు రోడ్డు నంబర్.14లోని వెంకటేశ్వరకాలనీకి వేల మంది తరలివస్తారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు విభిన్న తరహాల బోనం సమర్పిస్తూ బంజారాలు ఆకట్టుకుంటారు. గ్రామాల్లో జమ్మి చెట్టు కింద రాళ్లను ప్రతిష్ఠించి అమ్మవార్లుగా కొలుస్తారు. కానీ, ఇక్కడ ఏడుగురు అమ్మవార్లను విగ్రహాల రూపంలో ఏర్పాటు చేయడంతో ప్రత్యేకతను చాటుకుంటోంది.



ఆలయంలో కొలువుదీరిన అమ్మవార్లు, వెంకటేశ్వరనగర్‌లోని సిట్ల మాత ఆలయం

కన్నెపిల్లతో బోనం

ఏడుగురు అక్కాచెల్లెళ్లుగా కొలువుదీరిన సిట్ల మాతకు ఇప్పటికీ బంజారాల సంస్కృతి ప్రకారం బోనాల జాతర నిర్వహిస్తారు. పెళ్లికాని కన్నె పిల్ల లంబాడ సంస్కృతి దుస్తులు ధరించి అమ్మవారికి బోనం సమర్పిస్తుంది. బోనంలో ఉల్లిపాయ, జొన్నలు, బెల్లంతో చేసిన పర్వాన్నం అమ్మవారికి నైవేద్యంగా చూపిస్తారు.

బెట్టింగ్‌లకు బానిస.. అన్న ఇంట్లోనే చెల్లి చోరీ

- సీసీ కెమెరాల పుటేజీతో గుట్టు రట్టు చేసిన పోలీసులు
- మహిళతోసహా ముగ్గురి అరెస్టు

జీడిమెట్ల, జూలై 17 (ఆంధ్రజ్యోతి): బెట్టింగ్‌లకు బానిసైన ఓ మహిళ అప్పులు తీర్చుకోవడానికి సొంత అన్న ఇంట్లోనే స్నేహితులతో కలిసి దొంగతనానికి పాల్పడింది. ఈ సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలోని షిర్డీహిల్స్‌లో జరిగింది. మహిళతో సహా ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. షిరిడీ హిల్స్‌లో నివసిస్తున్న వేముల సుబ్రహ్మణ్యం శ్రీకాంత్ ఈనెల 5వ తేదీ రాత్రి 8.30 గంటలకు ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి కర్మన్‌ఘాట్‌లో ఉంటున్న తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లాడు. అతడి సోదరి ఆమని భర్తను వదిలేసి 8 ఏళ్లుగా తల్లిదండ్రుల వద్దే ఉంటోంది. క్యాసినో, ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బానిసైన ఆమె డబ్బు అప్పు చేసి ఆడేది. అప్పులు తీర్చేందుకు తన అన్న ఇంట్లో చోరీ చేయాలని నిర్ణయించుకుంది. శ్రీకాంత్, భార్య, పిల్లలతో కలిసి శనివారం (5వ తేదీ) కర్మన్‌ఘాట్‌కు రావడంతో ఇదే అదునుగా భావించింది. ఆమని తన వదిన పర్సులో ఉన్న ఇంటి తాళాలను చోరీ చేసింది. వాటిని ఇంటి ముందున్న షూరాక్‌లో దాచింది. అందరూ నిద్రపోయిన తర్వాత పథకం ప్రకారం తను స్నేహితులైన కార్తీక్, అఖిల్‌ను అర్ధరాత్రి ఇంటికి పిలిచి తాళాలు ఇచ్చింది. వారుశ్రీకాంత్ ఇంటికి వెళ్లి 12 తులాల బంగారం, వెండి, నగదును అపహరించి తిరిగి కర్మన్‌ఘాట్‌కు వచ్చారు. మరుసటి రోజు ఉదయం ఇంటికి వెళ్లిన శ్రీకాంత్ చోరీ జరిగిన విషయం గుర్తించి జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సీసీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేయగా విషయం బయటపడింది. దొంగతనానికి పాల్పడిన కార్తీక్, అఖిల్, ఆమనిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు.

కేఎల్‌యూహెచ్‌లో అంతర్జాతీయ సదస్సు

నిజాంపేట్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలోని కోనేరు లక్ష్మయ్య యూనివర్సిటీలో (కేఎల్‌యూహెచ్) జనరేటివ్ ఏఐ, కంప్యూటేషనల్ ఇంటెలిజెన్స్‌పై రెండు రోజులు పాటు నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. కృత్రిమ మేధస్సు మెరుగైన వ్యూహాలు, ఆరోగ్య సంరక్షణలో జనరేటివ్ ఏఐ ప్రాధాన్యతపై సదస్సులో చర్చించనున్నారు. ప్రొఫెసర్ దీప్తి ప్రసాద్‌ముఖర్జీ, కొరియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ యంగ్-యియోల్‌బ్యూన్ వంటి అంతర్జాతీయ, జాతీయ నిపుణులు పాల్గొంటారని వర్సిటీ అధికారులు తెలిపారు. సదస్సులో యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవిష్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు : డీసీ

గచ్చిబౌలి, జూలై 17 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని శేరిలింగంపల్లి ఉపకమిషనర్ ప్రశాంతి హెచ్చరించారు. గురువారం తన చాంబర్‌లో పారిశుధ్య నిర్వహణ సిబ్బంది, ఎస్ఎఫ్ఎలతో సమావేశం నిర్వహించారు. చెత్తకుప్పలు తరలించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని పలు ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, ఇంటింటి నుంచి చెత్తను క్రమం తప్పకుండా సేకరించాలని ఆదేశించారు. తడి, పొడి చెత్తసేకరణ సక్రమంగా జరిగేలా చూడాలని ఎఎంహెచ్ఓ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డిని ఆదేశించారు. ముఖ్యంగా బస్తీల్లో చెత్త పేరుకుపోతుందని, పాపిరెడ్డికాలనీ, గోపీనగర్, నెహ్రూనగర్ నుంచి ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు.

ప్రేమ విఫలమై సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్య

రాయదుర్గం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ప్రేమ విఫలమై సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఆత్మహత్య చేసుకున్నాడు. రాయదుర్గం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాలకు చెందిన ప్రమోద్, హితేష్(29), చిరంజీవి, శివమోహిత్ ల్యాంకోహిల్స్‌లో నివసిస్తున్నారు. ప్రమోద్, హితేష్ సోదరులు. హితేష్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 16న ప్రమోద్ డ్యూటీకి వెళ్లగా హితేష్ ఫ్లాట్‌లోనే ఉన్నాడు. అతడికి సోదరుడు ఎన్నిసార్లు ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. దీంతో ప్రమోద్ చిరంజీవికి ఫోన్ చేసి తన సోదరుడు ఫోన్ ఎత్తడం లేదని, ఫ్లాట్‌కు వెళ్లి చూడమని చెప్పాడు. అతడు ఫ్లాట్‌కు వెళ్లగా తలుపులు వేసి ఉన్నాయి. తెరిచి చూడగా హితేష్ సీలింగ్ ఫ్యాన్‌కు టవల్‌తో ఉరేసుకుని ఉండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమోద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తన సోదరుడు హితేష్ ఓ అమ్మాయిని ప్రేమించాడని, నాలుగు నెలల క్రితం వారు విడిపోయారని, అప్పటి నుంచి మనస్తాపంతో ఉన్నాడని ప్రమోద్ ఫిర్యాదులో పేర్కొన్నాడు

ప్రైవేట్ బస్సు డ్రైవర్‌పై దాడిచేసిన ఆరుగురి అరెస్ట్

మియాపూర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): బస్సులో సిగరేట్ తాగొద్దన్నాడని డ్రైవర్‌పై దాడిచేసిన ఓ ప్రయాణికుడు, అతడి స్నేహితులను పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాచిగూడ నింబోలి అడ్డలో నివసిస్తున్న పప్పురాం(28) హైదరాబాద్ నుంచి రాజస్థాన్ వెళ్లే ప్రైవేట్ ట్రావెల్ బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 12న నగరం నుంచి రాజస్థాన్ వెళ్తున్నాడు. రాజస్థాన్‌కు చెందిన పునరాం ఎల్బీనగర్‌లో ఉంటూ కార్పెంటర్‌గా పనిచేస్తున్నాడు. అదేరోజు స్వగ్రామం వెళ్తున్నాడు. బస్సులో పునారాం సిగరెట్ తాగుతుండగా తాగొద్దని డ్రైవర్ పప్పురాం చెప్పాడు. కోప్రోదిక్తుడైన అతడు హైదరాబాద్‌లో ఉంటున్న స్నేహితులు మహిపాల్, నారాయణరాం, వికాస్, వైష్ణోయ్, కైలాస్ ఫోన్ చేశాడు. సుమారు 10 గంటల సమయంలో మదీనగూడ వద్ద బస్సును అడ్డుకొని డ్రైవర్ పప్పురాంపై దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితులను గురువారం అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించారు.

మాజీ సీఎం రోశయ్య బంధువునంటూ స్థలం కబ్జా

హైదర్‌నగర్, జూలై 17 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి రోశయ్య బంధువునంటూ ఓ మహిళ తమ స్థలాన్ని కబ్జా చేసిందని, ఆమెపై చర్యలు తీసుకోవాలని స్థల యజమాని ఖాజా షజావుద్దీన్ కోరారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్లమ్మబండలో సర్వే నంబర్ 57లో తమకు చెందిన స్థలాన్ని ఆర్. శ్రీదేవి అనే మహిళ ఆక్రమించి ఐదంతస్తుల భవనం నిర్మిస్తోందని తెలిపాడు. ఆమెపై అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించాడు.

తాను మాజీ ముఖ్యమంత్రి రోశయ్య బంధువునంటూ బెదిరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశాడు. జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినా టౌన్‌ప్లానింగ్ సిబ్బంది అటువైపు కన్నెతి చూడం లేదన్నాడు.



అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేసినట్టు జీహెచ్ఎంసీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

గోపన్‌పల్లిలో అక్రమ నిర్మాణాల సీజ్

రాయదుర్గం, జూలై 17 (ఆంధ్రజ్యోతి): గోపన్‌పల్లి జర్నలిస్ట్ కాలనీలో గురువారం టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలను సీజ్ చేశారు. ఫేజ్-3 ప్లాట్ నంబర్ 25, 26లో జీహెచ్ఎంసీ అనుమతి లేకుండా కట్టిన బాడ్మింటన్ కోర్టు ఏర్పాటు చేశారు. ప్లాట్ నంబర్ 398లో అనుమతి లేకుండా నాలుగు అంతస్తులు నిర్మించారు. వీటన్నింటిని అధికారులు సీజ్ చేశారు.

'ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ పోస్టులను భర్తీ చేయాలి'

హైదరాబాద్ సిటీ, జూలై 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ పోస్టులను భర్తీ చేయాలని తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శికి గురువారం వినతిపత్రం అందజేశారు. లైసెన్స్ రెన్యూవల్ చేయకపోవడంతో టెండర్లలో పాల్గొనలేకపోతున్నామని, బిల్లులు పెట్టుకోలేకపోతున్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ ప్రాజెక్టుల కోసం ఎలక్ట్రికల్ ఏ గ్రేడ్, బీ గ్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేయాలని, సూపర్‌వైజర్ పర్మిట్, వైర్‌మన్ పర్మిట్ రెన్యూవల్ చేయాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చే బిల్లులు కూడా పెండింగ్‌లో ఉండడంతో కాంట్రాక్టర్లు మనోవేదనకు గురవుతున్నారని, వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.